RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 204 పేజీలు - 08 శనివారం 20 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## - నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు






- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూనతకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని మిగతా2లో...

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

- మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
- జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** హైదరా బాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కార్యాల యాన్ని ప్రారంభించారు. హైదరాబా ద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూ తనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాల యం శు క్రవారం ప్రత్యేక పూజా మిగతా2లో...

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

- ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు
- ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది
- ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యధాతథం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో మిగతా2లో...

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి


- నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి
- బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



2లో

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే
- వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణ యం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శు క్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 మిగతా2లో...



# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

- కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం
- రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ
- రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి
- రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు

**తొలి అక్షరం/సిద్దిపేట,జూన్ 19:** కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష మిగతా2లో...

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19:** రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని మిగతా2లో...

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

- స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత
- స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19:** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ’స్కూల్ పిల్లల భద్రత’పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం మిగతా2లో...

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగ పడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఐకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷-రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**తొలి అక్షరం/పెద్దపల్లి,జూన్ 19:** బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిం దని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

(మొదటి పేజీ తరువాయి)

నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు.ల÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు.మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు





## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం నెక్కొండ పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ అతిథులుగా విచ్చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటం దేశ యువతకు ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, భిక్షపతి, పట్టణ అధ్యక్షులు సాయి కృష్ణ, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మురెడ్డి రవీందర్ రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మురెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్, ఏజీపీ నర్సంపేట అడ్వకేట్ బండి శివకుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భాను ప్రకాష్, గోట్లకొండ గ్రామ సర్పంచ్ భూక్య జనార్ధన్, దూదిమెట్ల రాజమౌళి, చింతల వేణు, మేందా రవి, పొరపాటి కొమర రెడ్డి, నెక్కొండ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భానోత్ శ్రీకాంత్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బిర్రు కమల్హాసన్ పాటు కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాహుల్ గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ప్రజల కోసం మీ సేవలు చిరస్థాయిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం.

# నూతన ఇందిరమ్మ గృహప్రవేశంతో పాటు, చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

## • టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామ వాస్తవ్యులు జక్కుల కవిత నరేష్ దంపతుల కుమార్తెల నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులు భవ్యశ్రీ, దివ్యశ్రీలను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అదేవిధంగా జక్కుల కవితనరేష్ దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహన్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్, బ్లాక్ ప్రెసిడెంట్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, ఏజీపీ బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిగొండ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు అనుముల శ్రీధర్ రెడ్డి, భూమాని మధు, పున్నెం కిషన్ రెడ్డి, మట్ట బిక్షపతి, కావటి కోటి, జన్ను నర్సయ్య, అరుగురి బిక్షపతి, జక్కుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరీకానికి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కనకదుర్గ ప్రింటింగ్ ప్రెస్ సంపత్ రావు తల్లి వారి సంవత్సరీకానికి నర్సంపేట మండలం ముత్తోజిపేట లో హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండీ అన్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సంపత్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూరుగు నరేష్ సింగం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో 6 గొర్రెల మృతి

## - కాపరికి రూ. లక్ష నష్టపరిహారం ఇవ్వాలి: సర్పంచ్ కాసాని హరీష్




**తొలి అక్షరం/పెద్దవంగర, జూన్ 19:**మండలంలోని కాన్వాయిగూడెం గ్రామంలో శుక్రవారం పిడుగుపాటుకు ఆరు గొర్రెలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కాసాని వీరయ్య అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెల మంద మేతకు వెళ్లిన సమయంలో ఆకస్మికంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలో పిడుగు పడటంతో ఆరు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ ఘటనలో తనకు సుమారు రూ. లక్ష మేర ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితుడు వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న జీపీవో భాస్కర్, పశువైద్య శాఖ సిబ్బంది అనిల్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. మృతి చెందిన గొర్రెల వివరాలను నమోదు చేసి, జరిగిన నష్టంపై సమాచారం సేకరించారు.బాధిత కాపరికి ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇటీవల వాతావరణ మార్పులతో పిడుగుపాట్ల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కాసాని హరీష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపులలో ఘనంగా బొడ్రాయి నాలుగవ వార్షికోత్సవం

## పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలి: గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ఆకాంక్షించారు. శుక్రవారం రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో బొడ్రాయి నాలుగో వార్షికోత్సవ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని. పంటలు బాగా పండాలని, ప్రజలు శాంతి సామరస్యాలతో వెలగాలని ఆకాంక్షించారు. శ్రీనివాస్ శర్మ అర్చకత్వం నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహోర, పాయసం ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్,గ్రామ పెద్దలు మామిడి పద్మా రెడ్డి, మాజీ సర్పంచులు కూనూరు రాములమ్మ రవికుమార్, కట్ట యాదయ్య,మామిండ్ల శేషాద్రి, ఉయ్యాల లక్ష్మి నర్సు,మన్నెం పద్మారెడ్డి,బూడిద నర్మద, యాదాసు శారద, నీల రజిత,మామిడి అంజిరెడ్డి, పాండు రెడ్డి, తాళ్లపల్లి జితేందర్, మన్నెం పద్మా రెడ్డి,తొలుపునూరి చంద్ర శేఖర్,మామిళ్ల కుమారస్వామి,మేక మల్లారెడ్డి,ఉడతల శ్రీనివాస్,తాళ్ళ వెంకటేశం,బూడిది మారయ్య పాల్గొన్నారు.



# 1104 యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** చౌటుప్పల్ డివిజన్లో జరిగిన తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షులుగా అల్లె రమేష్ ప్రధాన కార్యదర్శిగా గంగుల సోమేశ్ రెడ్డి అదనపు కార్యదర్శిగా స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేకల సురేష్ ట్రెజరర్ గా నోముల యాదయ్య ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి యాదగిరి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతీయ కార్యదర్శి ఎస్ అమర్నాథ్ ఎమ్మార్టీ డివిజన్ అధ్యక్షులు సుధాకర్ మరియు చౌటుప్పల్ డివిజన్ యూనియన్ నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు


# తాటిపాముల లక్ష్మణ్ మృతి చాలా బాధాకరం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** కట్టంగూరు మండలం అటిపాముల గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తాటిపాముల లక్ష్మన్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఓదార్చిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:**సహచర తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండలాధ్యక్షుడు. రామన్నపేట ప్రాంత జర్నలిస్టులు శంకర్ కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు! ముందు ముందు పత్రికా రంగంలో మంచిస్థానంలోకి వేళ్ళాలని నా నుండి ప్రత్యేక శు భాకాంక్షలు తెలుపుతున్నాను. జై తెలంగాణజై జై తెలంగాణ మీ దామరోజు వీరాచారితెలంగాణ ఉద్యమకారుల ఫోరం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు &రచనా జర్నలిజంతెలంగాణ రాష్ట్రం..



# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** నియోజకవర్గ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రామన్నపేట మండలం, సూరారం గ్రామం బమిటిక శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.రామన్నపేట మండలం, తుర్కపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం నిధుల ద్వారా మాత్రమే గ్రామాలు అభివృద్ధి చెందాయి

## - మండల అధ్యక్షులు రామన్నపేట బండ మధుకర్ రెడ్డి







**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల కాలం పూర్తిచేసిన సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత 12 సంవత్సరాలలో నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు భారతదేశంలో అట్టడుగు వర్గాల వరకు సంక్షేమ పథకాలు చేరవేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నారు. అలాగే భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దుతున్నారు. ఈరోజు గ్రామపంచాయతీలలో చూసుకున్నట్లయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిస్తున్నటువంటి డబ్బులతోటే గ్రామపంచాయలు నడవడం జరుగుతున్నది అలాగే గ్రామాలలో ఏ ఒక్క పని అయినా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధుల తోటే నడుస్తున్నది అలాగే దేశంలో మౌలిక వసతుల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రవాణా వ్యవస్థ అలాగే రక్షణ విషయాలలో రాజీలేకుండా పనిచేస్తూ అవినీతి రహిత పాలన అందిస్తుంది భారతదేశాన్ని అగ్రగామి దేశాల సరసన నిలిపిన చరిత్ర నరేంద్ర మోడీ ది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రేపాక పారిజాత అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శివగల ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్లయ్య గుడిగంట రామలింగం నర్సోజు చంద్రయ్య భువనగిరి మధు శంకర్ సైదులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న దైద





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని పెరుమాళ్ళ సాగర్ - దివ్య ల కుమార్తె డాలరోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రత్యేక సమగ్ర సవరణ

**- నెక్కొండ మండల తహసిల్దార్ వేముల రాజ్ కుమార్, ట్రైనర్ బండారి రమేష్.**





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ నెక్కొండలో భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25/ 2026 నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ నిర్వహిస్తుంది,ఎన్యూమరేషన్ ఫారం జూన్ 25 నుండి జూలై 24 2026 వరకు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారం ను పంపిణీ చేస్తారు. ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకు సహాయం చేసి ఎన్యూమరేషన్ ను తీసుకుంటారు. ఫారంలో మీ పూర్వ ఫోటో, ప్రస్తుతం ఫోటో జత చేసి పుట్టిన తేదీ ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు మీ తల్లిదండ్రుల యొక్క మరియు మీ భాగస్వామి యొక్క వివరాలను తెలపండి. 1) ఇంటింటి సర్వే గణన 25 /6 /2026 నుండి 24 /7 /2026 వరకు. 2), ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ 31/ 7/ 2026. 4) క్లైములు మరియు అభ్యంతరాల దాఖలు 31/ 7/ 2026 నుండి 30/ 8/2026 వరకు. 4) నోటీసుదశ జారీ విచారణ ధ్రువీకరణగణన పత్రంపై నిర్ణయం మరియు క్లెయిమ్స్ అభ్యంతరాల పరిష్కారాలు ఇ ఆర్ డి లు ఏకకాలంలో పూర్తి చేయాలి. 31/ 7/ 2026 నుండి 28/ 9 /2026 వరకు. 5) తుది ఓటర్ల జాబితా ప్రచురణ 1/ 10/2026. పూర్తిచేసే విధంగా ట్రైలర్ ట్రైనింగ్ బండారు రమేష్ ద్వారా మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు సమావేశ పరిచి వివరాలను అందించడం జరిగింది.

## అకేరు వాగులో ఇసుక అక్రమ తవ్వకాలపై అధికారుల మెరుపు దాడులు!

**అనుమతులు లేకపోతే కఠిన చర్యలు: తొర్రూర్ ఆర్డీవో హెచ్చరిక**

**అకేరు వాగు ఇసుక రీచ్ లపై ఆర్డీవో, సీఐ,తహసీల్దార్, ఎస్ఐ సంయుక్త తనిఖీలు**



**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 19:** అకేరు వాగులో జరుగుతున్న ఇసుక అక్రమాలపై రెవెన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొర్రూర్ ఆర్డీవో, సిఐ,నర్సింహుల పేట తహసీల్దార్ రమేష్ బాబు మరియు నర్సింహులపేట ఎస్ఐ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం వాగులోని ఇసుక రీచ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇసుక తరలింపు ప్రక్రియను, రికార్డులను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపినా, అక్రమంగా రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ సహజ వనరులను దోచుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేసే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాగు పరివాహక ప్రాంతాలైన జయపురం, కౌసల్య దేవి పల్లి, రామన్నగూడెం, పకిర తండా అకేరువాగుల అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని తహసీల్దార్ రమేష్ బాబు మరియు ఎస్ఐ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారి సమాచారాన్ని అధికారులకు అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో పలువురు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ అపహాస్యం పాలవుతుంది

**● సభ్యుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన సంఘాలు**

**● నాయకత్వాలు స్వప్రయోజనాల కోసం యావత్ జర్నలిస్టు సమాజాన్ని తాకట్టు పెడుతున్నాయి**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమం,హక్కులు,వృత్తిపరమైన శిక్షణ అంశాల ప్రాతిపదికగా డబ్ల్యూజేఐ పని చేస్తోందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక హంటర్ రోడ్డులోని వేద బాంకెట్ హాల్ లోడబ్ల్యూజేఐ ఉమ్మడి జిల్లా సంస్థ గత నిర్మాణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హనుమకొండకు చెందిన సీనియర్ పాత్రికేయులు గుంటి విద్యాసాగర్,నాంపల్లి నంబూద్రి పాద్,ఎండీ. శంశుద్దీన్,పులి శరత్ కుమార్, కొత్తపల్లి రమేష్,ములుగు జిల్లాకు చెందిన శ్రీధర్ తో పాటు టియుడబ్ల్యూజే,143 సంఘాలకు చెందిన పలువురు పాత్రికేయులు ఆయా సంఘాలకు రాజీనామా చేసిరవి కంటి శ్రీనివాస్ సమక్షంలో డబ్ల్యూజేఐ లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వస్తుండగా రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీకి సంబంధించిప్రభుత్వం జారీ చేసిన జీవో 252 అమలుతీరు పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జీవోను సక్రమంగా అమలు చేయాల్సిన సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులుకొందరి ఒత్తిళ్లకు తలవొగ్గి ఇప్పటివరకు 10 అనుబంధ సవరణలు తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ అపహాస్యం పాలవుతుందని ఆయన అన్నారు. జీవో కు విరుద్ధంగా ఓవైపు కోర్టులలో వాజ్యాలు నడుస్తుండగా,మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోజీవో కు వ్యతిరేకంగా ఆక్రిడిటేషన్లు జారీ అవుతూ వస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలలో జర్నలిస్టులకు సంబంధించిన నివేషణ స్థలాల ప్రక్రియ ఏళ్ల తరబడి నిలిచిపోవడంతోవాటికోసం నిరీక్షణ తప్పడం లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కోవిడ్ సమయంలో జర్నలిస్టుల రైల్వే రైతులను తొలగించిన కేంద్ర ప్రభుత్వం నేటి వరకు దానిని పునరుద్ధరించలేదని గుర్తు చేస్తూ ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టు ఉద్యమంలో శూన్యత ఏర్పడిందని అన్నారు. సభ్యుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన సంఘాలు,వాటి నాయకత్వాలుతమ స్వప్రయోజనాల కోసంయావత్ జర్నలిస్టు సమాజాన్ని తాకట్టు పెడుతున్నాయని ఆరోపించారు. అలాంటి సంఘాలకు బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన అన్నారు. జర్నలిస్టు ఉద్యమంలో శూన్యతను భర్తీ చేసే సమర్థ నాయకత్వం డబ్ల్యూజేఐకిమాత్రమే ఉందన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి మొదలు రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టుల ప్రతిభను వెలికి తీసి,వారిని ప్రోత్సహించేందుకు డబ్ల్యుజేఐజర్నలిస్టు అవార్డులను ప్రవేశపెట్టి కొనసాగిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర జర్నలిస్టు సంఘాలలో ఉన్నారన్న కారణంగా అక్రిడిటేషన్ల జారీలో ఏ సభ్యుడికి అన్యాయం జరిగిన చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అర్హతలు, యాజమాన్య సిఫారసులు,నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ జారీ చేయాలన్నారు. యూనియన్ సీనియర్ నేత సిరికొండ భాస్కరరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జర్నలిస్టుల నివేషణ స్థలాల ప్రక్రియ దశాబ్దాల కాలంగాకలగానే మిగిలిపోవడానికికొన్ని సంఘాల నేతలే కారణమని ఆరోపించారు. వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యుల ప్రయోజనాల కన్నా, ఎన్నికైన నాయకత్వాల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని,క్లబ్ నిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో డబ్ల్యూ జేఏ పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు.

# శ్రీధర్ బాబుపై విమర్శలు మానుకోవాలి.. లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు: నరేందర్ రెడ్డి

**అభివృద్ధిని చూసి ఓర్వలేక పుట్ట మధుకర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు**

**శ్రీధర్ బాబు నిజాయితీకి నిలువుటద్దం..**

**అవినీతి మరకలేని నాయకుడు 20 వేల కోట్లు కూడా తీసుకురాగల సత్తా శ్రీధర్ బాబుకు ఉంది: సుడా చైర్మన్**

**కాళేశ్వరంలో నరేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు**





**తొలి అక్షరం/మహాదేవాపూర్:జూన్ 19:** ప్రజా సేవలో ప్రాణాలు అర్పించిన స్వర్గీయ శ్రీపాద రావు ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై అనవసర విమర్శలు చేయడం సరికాదని కరీంనగర్ సాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుక్రవారం అన్నారు. కాళేశ్వరం దేవాలయ ఆవరణలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భట్టు కరుణాకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజాదరణను చూసి ఓర్వలేక పుట్ట మధుకర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు చిన్న అవినీతి మరక కూడా లేకుండా ప్రజాసేవలో నిజాయితీకి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడిన నరేందర్ రెడ్డి, అలాంటి నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. గత పదేళ్ల పాలనలో భారీ అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని విమర్శిస్తూ, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు సమీకరిస్తుంటే ప్రశ్నించడం విచిత్రంగా ఉందన్నారు. కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి రూ.198 కోట్లు ఎలా తెస్తారని ప్రశ్నించడం అవగాహన లేమికి నిదర్శనమని పేర్కొన్నారు. రూ.3 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో రూ.198 కోట్లు పెద్ద విషయం కాదని, ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల మద్దతుతో మరింత అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. ప్రజలు అవకాశం ఇచ్చిన సమయంలో అవినీతికి పాల్పడిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. శ్రీధర్ బాబు రాష్ట్రానికి కీలక నాయకుడని, అవసరమైతే రూ.200 కోట్లు కాదు, రూ.20 వేల కోట్ల నిధులను కూడా తీసుకురాగల సామర్థ్యం ఉన్న నేత అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, ప్రజల తీర్పును గౌరవించాలని ఆయన సూచించారు. సర్పంచులు మోహన్ రెడ్డి, ఎల్పుల సరిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**పేదలకు అండగా నిలిచే నాయకుడు రాహుల్ గాంధీ:నర్సింహులపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జీనుకల రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 19:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నర్సింహులపేట మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ శ్రేణులతో కలిసి ఈ వేడుకలను జరిపారు. ముందుగా రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జీనుకల రమేష్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక జననేత రాహుల్ గాంధీ అని కొనియాడారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఆయన చేపట్టిన పాదయాత్ర దేశ ప్రజల్లో కొత్త భరోసాను నింపిందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, ఉప సర్పంచ్ కస యాకన్నా, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రఘు,వెంకన్న, వీరన్న అనుబంధ సంఘాల వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు మరియు రాహుల్ గాంధీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి తరం యువతకు ఆదర్శప్రాయం రాహుల్ గాంధీ

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### షాద్‌నగర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి విలువల పట్ల రాహుల్ గాంధీకి ఉన్న అంకితభావం ప్రశంసనీయమని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎన్నో సవాళ్లు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం రాహుల్ గాంధీ ధైర్యంగా నిలబడుతున్నారని కొనియాడారు. దేశం కోసం అసాధారణ త్యాగాలు చేసిన కుటుంబ వారసత్వాన్ని వినయంతో, నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించే ఆదర్శ నాయకుడిగా రాహుల్ గాంధీ ఎదిగారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆనందం, అపార శక్తి కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ , సీనియర్ నేత ఆగిర్యల కృష్ణ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి, అన్మాగల్ల రమేష్ , జాకరాం చంద్రశేఖర్, కుమార స్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్,పట్టణ అధ్యక్షుడు నల్లమోనీ శ్రీధర్ నేతలు శ్రీధర్ రెడ్డి, ఇబ్రహీం,కొమ్ము కృష్ణ, ర్యాకల శ్రీనివాస్, చించేడ్ అనంతం, చేగురి రాఘవేందర్ గౌడ్, తుపాకుల శేఖర్ ముదిరాజు,నడి కూడ యాదగిరి యాదవ్, రోమియో రమేష్,గంగన మోని సత్తయ్య, మహబూబ్, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణ ప్రక్రియకు ప్రభుత్వం ఆదేశాలు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి

### త్వరలోనే రిజర్వాయర్ భూములను పరిశీలించనున్న రంగారెడ్డి పాలమూరు వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు

### ప్రభుత్వం అధికారులకు ఆదేశాలపై ఎమ్మెల్యే స్పష్టీకరణ



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులను ఆదేశించిందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు నీటిపారుదల మరియు కమాండ్ ఏరియా అభివృద్ధి (ఇరిగేషన్ అండ్ క్యాడ్ ) శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్ మెమో నెం. 4884/ఎల్ఎ/2026 జారీ చేశారనీ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించి, ప్రాణహిత-చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (పి ఆర్ ఎల్ ఐ ఎస్) పరిధిలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానించే ప్రధాన పైప్‌లైన్ నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణకు సంబంధించిన సర్వే పనులు చేపట్టాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. దీంతో రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు మరియు మహబూబ్‌నగర్ చీఫ్ ఇంజనీర్ భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం కోరినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగు తాగునీటి సరఫరా మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం వెనువెంటనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ప్రక్రియలో భాగంగా అధికారికంగా ముందడుగు వేస్తుండడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. అదేవిధంగా ఆ జిల్లాల కలెక్టర్లు త్వరలోనే సంబంధిత భూములను త్వరలోనే పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# ఆకస్మిక పర్యటనలు చేపట్టండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలు**

**గ్రామపంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి**

**ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీడీఓలతో సమీక్ష సమావేశం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని మండలాల ఎంపీడీఓలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫరూక్‌నగర్, కొత్తూరు, కేశంపేట, నందిగామ, కొందుర్గు, చౌదరిగూడెం మండలాలకు చెందిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయిలో బూత్ లెవెల్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడంలో అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల పాత్ర కూడా అత్యంత కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలకు ఆదేశించారు. పంచాయతీ కార్యాలయాల పనితీరును మెరుగుపరిచేందుకు ఎంపీడీఓలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

# రానున్న వర్షాకాలం సందర్భంగా సంబంధిత అధికారులు సమాయత్తం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటిమునిగే ప్రాంతాల్లో ముందస్తు చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ఆర్ & బి శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వర్షాల కారణంగా నీటిమునిగే అవకాశం ఉన్న ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించారు. నీటి నిల్వ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, విద్యుత్ భద్రత, పశువుల సంరక్షణ తదితర అంశాలపై చర్చించి అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే, శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి, పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం పంచుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.

# కొడంగల్ నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం రేవంత్ రెడ్డిని ఓడించి బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, SIR అవగాహన సమావేశం మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ హాజరు





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు SIR అవగాహన సమావేశంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కొడంగల్ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించి బీఆర్ఎస్ జెండాను కొడంగల్‌తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎగరవేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మెతుకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడంతో పాటు SIR సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే సమయంలో సరైన సమాచారం ఇవ్వకపోతే ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బూత్ స్థాయిలో ప్రతి ఓటరి పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్ యోగా సెంటర్‌లో హోమం కార్యక్రమం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న యోగా వారోత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ యోగా సెంటర్‌లో ఈరోజు ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. పతంజలి యోగా శిక్షణ కేంద్రాల అధ్యక్షులు పానుగంటి శశిధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా సాధకులు, భక్తులు పాల్గొన్నారు. హోమం ద్వారా వాతావరణ శుద్ధి జరిగి, గాలిలో ఆక్సిజన్ శాతం పెంపొందుతుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పానుగంటి శశిధర్ మాట్లాడుతూ, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో షాద్‌నగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

### ఆవులకు విషం ఇచ్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### కుమ్మరిగూడెంలో రైతు రఘునందన్ ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడకు రైతు రఘునందన్ కి చెందిన 08 ఆవుల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. షెడ్ లో బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పనిచేస్తున్నారు. బుధవారం రాత్రి కొందరు మురుకుల దాన మరియు పత్తి చెక్కలో అత్యంత నిర్లక్ష్యంగా యూరియా కలిపి, అక్కడి నుండి పరారయ్యారు. శుక్రవారం ఉదయం దానలో యూరియా కలిసిన సంగతి గమనించని యజమాని రఘునందన్ ఎప్పటిలాగే ఆవులకు ఆ మేతను వేశాడు. ఆ దాన తిన్న కొద్దిసేపటికే ఆవులు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. ఊపిరాడక ఒకదాని తర్వాత ఒకటి విలవిలలాడుతూ కిందపడిపోయాయి. ఈ ప్రమాదంలో మొత్తం 8 ఆవులు, ఒక దూడ అక్కడికక్కడే మరణించినట్లు రైతు రఘునందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,చంద్రకళ రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రవి నాయక్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ, మలేరియా నివారణకు కల్లూరులో 'డ్రై డే ఫ్రై డే'

● ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి పిలుపు



**తొలి అక్షరం/కల్లూరు, జూన్ 19 :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు చేపట్టిన "డ్రై డే ఫ్రై డే" కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించిన కమిషనర్, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి డ్రములు తదితర ప్రాంతాల్లో దోమల లార్వా పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా ప్రతి శుక్రవారం "డ్రై డే ఫ్రై డే" పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను కాపాడాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి కోరారు.

# గేదెల దొంగలు రిమాండ్‌కు తరలింపు: తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ





**తొలి అక్షరం/తల్లాడ, జూన్ 19:**మేత కోసం వదిలిన గేదెలను దొంగిలించి ట్రాలీ ఆటోలలో తరలించి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను తల్లాడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లవరం, అన్నారుగూడెం గ్రామాలకు చెందిన రైతులు మేత కోసం వదిలిన గేదెలు కనిపించకుండా పోతున్నాయని ఈ నెల 12న తల్లాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్. వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, ఇతర ఆధారాలను పరిశీలించిన పోలీసులు మల్లారం గ్రామానికి చెందిన కటికి శ్రీకాంత్, చౌడా పవన్, దడిపల్లి కాళేశ్వరరావు వ్యసనాలకు బానిసై మేతకు వదిలిన గేదెలను దొంగిలించి ట్రాలీ ఆటోలలో తరలించి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై వెంకటకృష్ణ వెల్లడించారు. కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉత్తమ పౌర పురస్కారానికి

# హర్మల్ రవిప్రకాశ్ ఎంపిక

● విద్యా, సాహిత్య రంగాల్లో విశిష్ట సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** విద్యా మరియు సాహిత్య రంగాలలో విశిష్ట సేవలు అందించిన హర్మల్ రవిప్రకాశ్ ప్రతిష్ఠాత్మకమైన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ పౌర పురస్కారంకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయడంతో పాటు, సాహిత్యాభివృద్ధి, భాషా పరిరక్షణ మరియు ప్రోత్సాహానికి ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమైనవి.సమాజంలో చైతన్యం పెంపొందించే కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, విద్యా రంగంలో నిబద్ధతతో సేవలందిస్తున్న ఆయన కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని ప్రకటించారు. ఈ పురస్కారం ఆయన సేవలకు లభించిన సముచిత గుర్తింపుగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు మరియు శ్రేయోభిలాషులు హర్మల్ రవిప్రకాశ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు."విద్య ద్వారా వ్యక్తిత్వ వికాసం సాహిత్యం ద్వారా సమాజ వికాసం" అనే లక్ష్యాన్ని ఆచరణలో చూపిస్తున్న హర్మల్ రవిప్రకాశ్ కి ఈ పురస్కారం మరింత ప్రేరణనిచ్చి, భవిష్యత్తులో మరిన్ని సేవలకు దోహదపడాలని ఆకాంక్షిద్దాం.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది

**షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహణ**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపల్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ (సర్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, బీఎల్‌వోలు, బీఎల్ఏలు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ అవగాహన కోసం వేస్తున్న ప్రతి అడుగు ప్రజా చైతన్యానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు.ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం మనందరి బాధ్యత అని, నకిలీ ఓట్లకు తావులేకుండా ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా బీఎల్‌వోలు, బీఎల్ఏలు అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత కలిసి ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి ఇంటికి చేర్చాలని పిలుపునిచ్చారు. "మన ఓటు మన భవిష్యత్తు", "ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి" అనే సంకల్పంతో ముందుకు సాగాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ "విద్యాశాఖ" సక్సెస్ బడిబాటలో 50 మంది చిన్నారుల గుర్తింపు

**చాక్‌లెట్ తీసుకోండి... బడికి రండి" అంటూ అవగాహన యాత్ర**

**వలస కార్మికుల పిల్లలను పాఠశాల బాట పట్టించే విద్యాశాఖ ప్రయత్నం**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** విద్యకు దూరమవుతున్న చిన్నారులను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలనే లక్ష్యంతో ఫరూఖ్‌నగర్ మండల విద్యాశాఖ చేపట్టిన "ఆపరేషన్ విద్యాశాఖ" కార్యక్రమం విజయవంతమైంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని బీవీ రావు నగర్ పౌల్ట్రీ ఫార్మ్స్, రైస్ మిల్లుల ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక సర్వేలో సుమారు 50 మంది పాఠశాలకు వెళ్లని చిన్నారులను అధికారులు గుర్తించారు.ఫరూఖ్‌నగర్ మండల విద్యాధికారి టి. మనోహర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి ఉదయం 6 గంటల నుంచే ఈ సర్వే చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికుల పిల్లలు ఎక్కువగా విద్యకు దూరంగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్య ప్రాముఖ్యతను వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేస్తూ ప్రతి చిన్నారిని తప్పనిసరిగా బడికి పంపాలని కోరారు. చదువే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అని అవగాహన కల్పించారు.**చాక్‌లెట్లతో చైతన్యం.. క్రికెట్‌తో ఆప్యాయత** "చాక్‌లెట్ తీసుకోండి... బడికి రండి" అంటూ చిన్నారులకు చాక్‌లెట్లు పంపిణీ చేసిన అధికారులు వారిలో విద్యపై ఆసక్తిని పెంపొందించారు. అనంతరం ఎంఈఓ టి. మనోహర్ చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. దీంతో పిల్లలు కూడా పాఠశాలకు వెళ్లేందుకు సానుకూలంగా స్పందించినట్లు స్థానికులు తెలిపారు.**విద్యే భవిష్యత్తుకు వెలుగు** వలస కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకుండా చూడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి బడిబాట కార్యక్రమాలు విద్యపై మరింత అవగాహన పెంచి, చిన్నారుల భవిష్యత్తును వెలుగుల బాటలో నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు నర్సింలు గౌడ్, బిజిలీ సత్యం, టిపిఆర్టీయూ నాయకులు జేసీ వెంకటయ్య, తిరుమలయ్య, పతంజలి, ఆంజనాయక్, చంద్రశేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి రాహుల్ గాంధీ

**- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 19:** సామాన్యులు,పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న రాహుల్ గాంధీ దేశానికి దిక్సూచి అని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తొరూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ అని పేర్కొన్నారు.గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్.. తనదైన మార్క్‌తో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారన్నారు.లోక్ సభ ఎన్నికల్లో విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి అత్యంత బలీయ శక్తిగా ఉన్న బీజేపీని సమర్థంగా నిలువరించడంలో రాహుల్ చాలా వరకు సక్సెస్ అయ్యారని అభిప్రాయపడ్డారు.ఆయన నాయకత్వం భవిష్యత్తులో దేశానికి అత్యంత అవసరమని తెలిపారు. దేశ భవిష్యత్తు ఆశాకిరణం రాహుల్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకన్న యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ ముద్దసాని సురేష్,ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల నర్సయ్య, చెవిటి సధాకర్,జక్కా మహబూబ్ రెడ్డి, రవీంద్ర చారి, దొంగరి శంకర్, రాజేష్ యాదవ్,సర్పంచ్లు బంగారు రమేష్, ఎర్ర వెంకటరెడ్డి,అభిరాం నాయక్, మాధవరెడ్డి,కవిత బాలకృష్ణ, గంగా నరేష్, సావిత్రి శ్రీనివాస్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు గూడెల్లి రామచంద్రయ్య,ఎనగందుల శ్రీనివాస్,చిన్న కోటయ్య, ప్రవీణ్ నాయక్,పరశురాములు, ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లిలో మానవత్వం బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా



**కీ.శే. వెంకటరెడ్డి, వెంకటయ్య కుటుంబాలకు పరామర్శ**

**గ్రామ పెద్ద రామసహాయం కిశోర్ రెడ్డి ఆదేశాల మేరకు**

**రూ.5 వేల చొప్పున సాయం**



**అందజేసిన గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 19:** కష్టకాలంలో ఉన్న తోటి గ్రామస్థులను ఆదుకునేందుకు మడిపల్లి గ్రామం మానవత్వాన్ని చాటుకుంది. వారం రోజుల క్రితం మరణించిన ఇద్దరు గ్రామస్థుల కుటుంబాలకు శనివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.గ్రామ పెద్ద రామసహాయం కిశోర్ రెడ్డి ఆదేశాల మేరకు.ఇటీవల మరణించిన గ్రామానికి చెందిన కీ.శే. బిర్రు వెంకటరెడ్డి, ఎర్రం వెంకటయ్యల కుటుంబ సభ్యులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పరామర్శించారు. వారి ఆకస్మిక మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.5,000 చొప్పున తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ మానవతా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కేతిరెడ్డి, వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకు తామున్నామనే నమ్మకాన్ని ఇచ్చారు.

# హర్షిత్ రాణా రీ-ఎంట్రీ..!

ఇండియా ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాకు సంబంధించిన ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. అఫ్గానిస్తాన్‌తో శనివారం చెన్నైలో జరగబోయే లాస్ట్ వన్డే మ్యాచ్ కోసం అతన్ని ఇండియన్ క్రికెట్ టీమ్ స్క్వాడ్‌లోకి సెలెక్ట్ చేశారు. త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్‌లో ఫస్ట్ రెండు మ్యాచ్‌లు గెలిచిన ఇండియా ఆల్రెడీ 2-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఇప్పుడు క్లీన్‌స్వీప్ టార్గెట్‌గా పెట్టుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆర్మీకి హర్షిత్ రాణా రాక మరింత బలాన్ని ఇచ్చింది. టీ20 వరల్డ్ కప్ 2026 కు ముందు ముంబైలో సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్ టైమ్‌లో హర్షిత్ మోకాలి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మెగా టోర్నమెంట్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఐపీఎల్ కు కూడా కంప్లీట్‌గా దూరమయ్యాడు. గాయం తర్వాత హర్షిత్ రాణా చాలా రోజులు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో చేరిన హర్షిత్, అక్కడ తన రిహాబిలిటేషన్‌ను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత చెన్నై వేదికగా అఫ్గానిస్తాన్‌తో జరిగే మ్యాచ్ కోసం టీమ్‌తో



జాయిన్ అయ్యాడు. "బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్న హర్షిత్ రాణా చెన్నైలో వన్డే స్క్వాడ్‌తో కలిశాడు" అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక మీడియా రిలీజ్ లో స్పష్టం చేశారు. 24 ఏళ్ల హర్షిత్ రాణా ఇండియా తరఫున ఇప్పటివరకు 14 వన్డేలు ఆడి 27.38 యావరేజ్, 6.21 ఎకానమీ రేట్‌తో 16 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగిన హోమ్ టీ20ఐ సిరీస్‌లో అతను లాస్ట్ టైమ్ ఇండియా జెర్సీలో కనిపించాడు. అయితే గాయం నుంచి కోలుకున్న వెంటనే అతనికి సెలెక్టర్లు వరుస ఛాన్సులు ఇస్తున్నారు. అఫ్గాన్ మ్యాచ్‌తో పాటు రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లలో ఆడే ఇండియా స్క్వాడ్‌లో కూడా హర్షిత్‌కు ప్లేస్ దక్కింది. ఈ రెండు టూర్లలో ఇండియా మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న హర్షిత్ రాణా చేపాక్ పిచ్‌పై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తాడనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. సిరీస్ ఆల్రెడీ ఇండియా సొంతం అవ్వడంతో లాస్ట్ వన్డేలో బెంచ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చే యోచనలో మేనేజ్మెంట్ ఉంది. చెన్నై మ్యాచ్ కోసం బీసీసీఐ అనౌన్స్ చేసిన అప్‌డేటెడ్ స్క్వాడ్ చూస్తే.. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా ఉన్నారు. స్పిన్‌కు సపోర్ట్ చేసే చెన్నై పిచ్‌పై అఫ్గాన్‌ను క్లీన్‌స్వీప్ చేసి సిరీస్‌ను పర్ఫెక్ట్‌గా ముగించాలని టీమిండియా ప్లాన్ చేస్తోంది.



# టీమ్ ఇండియాకు ధోని లాంటి మెంటార్ కావాలి!

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లక్ష్యంగా మాజీ పేసర్ ఎస్. శ్రీశాంత్ చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ఉన్న టీమ్ ఇండియా సెటప్‌కు గౌతమ్ గంభీర్ కంటే ఎంఎస్ ధోని లాంటి వ్యక్తి అవసరమని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. టీమ్ ఇండియాకు ప్రస్తుతం ఆటగాళ్లు మనస్ఫూర్తిగా గౌరవించే ఒక మార్గదర్శకుడు కావాలని, అంతేగానీ "ఆటగాళ్ల వెనుక మాట్లాడేవాడు" లేదా టీవీల్లో ప్రశంసల కోసం ప్రాకులాడే వ్యక్తి కాదని గంభీర్‌ను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కాగా, ఈ పూర్తి ఇంటర్వ్యూ ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి జట్లతో స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ ఎందుకు ఇబ్బంది పడిందనే ప్రశ్న శ్రీశాంత్‌కు ఎదురవగా.. ఆ ప్రశ్నను మధ్యలోనే అడ్డుకుంటూ.. "అప్పుడు కోచ్ ఎవరు" అని ఎదురుప్రశ్న వేశాడు. ఆటగాళ్ల ఎంపికకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ.. దీనికంతటికీ గంభీరే కారణమన్నట్లుగా మాట్లాడాడు. "ముందు కోచ్‌ను మార్చండి. భారత్‌కు ఇప్పుడు కావాల్సింది కోచ్ కాదు, ఒక మంచి మెంటార్" అని శ్రీశాంత్ స్పష్టం చేశాడు. ఒక షో సజావుగా సాగడానికి డైరెక్టర్ ఎంత ముఖ్యమో, జట్టుకు కోచ్ కూడా అంతే ముఖ్యమని చెబుతూనే.. తనకు సాధారణంగా కోచ్‌లపై ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ అంతర్జాతీయ జట్లకు సాంప్రదాయ కోచ్‌ల కంటే మెంటార్ల అవసరమే ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. గంభీర్ అనుసరిస్తున్న కోచింగ్ విధానం ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోందని శ్రీశాంత్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఫెయిల్ అయితే జట్టు నుంచి తీసేస్తామనే భయాన్ని కల్పించి, ఆటగాళ్లను ఒక కఠినమైన వ్యవస్థలోకి నెట్టే కోచ్ జట్టుకు అవసరం లేదని అన్నాడు.దీనికి ఉదాహరణగా ఎంఎస్ ధోనిని ప్రస్తావిస్తూ.. ధోని ఎప్పుడూ అలా వ్యవహరించలేదని చెప్పాడు. "జనాలు ఏమైనా చెప్పుకోవచ్చు.. కానీ ధోని ఆలోచనా విధానం, అతను ఆటగాళ్లలో నింపిన ఆత్మవిశ్వాసమే జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాయి" అని శ్రీశాంత్ గుర్తుచేశాడు. భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో గంభీర్‌కు మితిమీరిన క్రెడిట్ ఇవ్వడం సరికాదని శ్రీశాంత్ వాదించాడు. "మైదానంలో చెమటోడ్చి ఆడేది ఆటగాళ్లు, కాబట్టి ఆ గుర్తింపు, క్రెడిట్ వారికే దక్కాలి" అని అన్నాడు. ప్రపంచకప్ విజయాన్ని ప్రస్తావిస్తూ.. ఆటగాళ్ల ప్రదర్శనే అక్కడ అత్యంత కీలకమని చెప్పాడు. "ఒకవేళ సంజూ శాంసన్ రాణించకపోయినా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ సరిగ్గా చేయకపోయినా, లేదా సమయానికి బౌలింగ్ మార్పులు జరగకపోయినా మనం గెలిచేవాళ్లమా మైదానంలోకి వచ్చి కోచ్ ఏమైనా నిర్ణయాలు తీసుకున్నాడా" అంటూ శ్రీశాంత్ ఘాటుగా ప్రశ్నించాడు.2013 స్పాట్ ఫిక్సింగ్‌లో శ్రీశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ధోని వల్లే శ్రీశాంత్ కెరీర్ నాశనం అయ్యిందంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఇప్పుడు శ్రీశాంత్ ధోనిపై ప్రశంసలు కురిపించడం కాస్త విచిత్రంగానే ఉంది.

# టోర్నీ మొత్తానికి దూరమైన శ్రేయాంక పాటిల్

## - జట్టులోకి రానున్న లెగ్ స్పిన్నర్ ప్రేమా రావత్

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. జట్టు ప్రధాన స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ చీలమండ గాయంతో ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఆమె స్థానంలో ప్రేమా రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు. నెదర్లాండ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో బంతిని అడ్డుకునే ప్రయత్నంలో శ్రేయాంక పాటిల్ కుడి చీలమండకు తీవ్ర గాయమైంది. తీవ్ర నొప్పితో బాధపడిన ఆమె కనీసం నడవలేకపోవడంతో స్ట్రెచర్ సాయంతో స్టేడియం బయటకు తీసుకెళ్లారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ టెస్ట్‌ల్లో ఆమె చీలమండ స్నాయువు చిరిగిపోయినట్లు తేలింది. ఫలితంగా ఆమె ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఐసీసీ ప్రకటనను విడుదల చేసింది. 'ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 'ఈవెంట్ టెక్నికల్ కమిటీ' భారత జట్టులో శ్రేయాంక పాటిల్ స్థానాన్ని ప్రేమ రావత్‌తో భర్తీ చేయడానికి ఆమోదం తెలిపింది. బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శ్రేయాంక కుడి మడమకు గాయం కావడంతో ఆమె ఈ టోర్నీ నుంచి తప్పుకుంది.ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు.' అని ఐసీసీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. గతంలో చేతి వేలికి ఫ్రాక్చర్ కావడం వల్ల 2024 ప్రపంచకప్‌కు దూరమైన 23 ఏళ్ల శ్రేయాంక పాటిల్.. ఇప్పటి వరకు 24 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 29 వికెట్లు తీసింది.శ్రేయాంక పాటిల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ప్రేమా రావత్.. ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక లెగ్ స్పిన్నర్. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహిస్తుంది.



# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఇషాన్ ఖాయం: గవాస్కర్

అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో 125 పరుగులతో చెలరేగిన వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు కురిపించారు. ప్రస్తుత ఫామ్ చూస్తుంటే వన్డే ప్రపంచకప్ 2027 కోసం ఇషాన్‌కు అప్పుడే దక్షిణాఫ్రికా వీసా దొరికినట్లు అనిపిస్తోందని, అతడిని జట్టు నుంచి తప్పించడం అసాధ్యమని గవాస్కర్ జోస్యం చెప్పారు. ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ సైతం ఇషాన్ బ్యాటింగ్ శైలిని కొనియాడాడు.

టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ .. ఇటీవల దుమ్మురేపుతున్నాడు. ఐపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా తరఫున కమ్‌బ్యాక్ ఇచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. ప్రస్తుతం భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిపోయాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి పంత్ రీఎంట్రీ!

లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతలు కోల్పోయిన రిషభ్ పంత్ తిరిగి తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నోసూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచిన లక్నో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుస్థానంలో నిలిచింది. ఈ సీజన్ ముగిసిన వెంటనే సారథ్య బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడని, అతనే ఈ నిర్ణయం తీసుకున్నాడని లక్నో సూపర్ జెయింట్స్ ప్రకటించింది. లక్నో జట్టులో చేరిన తర్వాత రిషభ్ పంత్ వ్యక్తిగత ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. లక్నో ఫ్రాంచైజీ వర్గాలు కూడా రిషభ్ పంత్ ఆట పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే రిషభ్ పంత్ తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ వైపు చూస్తున్నాడని టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇప్పటికే ఈ విషయంపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకాను వివరణ కోరామని, ఆయన ఇంకా స్పందించలేదని తమ కథనంలో రాసుకొచ్చింది.ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషభ్ పంత్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే అత్యధిక ప్రైజ్ ట్యాగ్ ఒత్తిడినో లేక మరే కారణమో తెలియదు కానీ రెండు సీజన్లలో రిషభ్ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 269, ఐపీఎల్ 2026 సీజన్‌లో 312 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటర్‌గా విఫలమైన అతను కెప్టెన్‌గానూ తడబడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్లు వినిపించాయి. లీగ్ ఆరంభంలో రిషభ్ పంత్‌ను సంజీవ్ గోయెంకా మందలించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణమాల నేపథ్యంలోనే రిషభ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడేందుకు సిద్ధమయ్యాడనే వార్తలు హల్‌ఛల్ చేస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రీఎంట్రీ ఇచ్చినా సారథిగా కొనసాగేందుకు రిషభ్ పంత్ సుముఖంగా లేదని, కేఎల్ రాహుల్‌ను సారథిగా నియమించేందుకు ఫ్రాంచైజీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లోనే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరిగినా.. అది జరగలేదు. ఐపీఎల్ 2027 సీజన్‌లో కేఎల్ రాహుల్ ఢిల్లీని నడిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.13.25 కోట్ల భారీ ధరకు కుల్దీప్ యాదవ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ 2022లో ఢిల్లీలో చేరిన కుల్దీప్.. 21 వికెట్లతో సత్తా చాటాడు. కానీ ఆ తర్వాత 10, 16, 15, 10 వికెట్లతో నిరాశపర్చాడు. కుల్దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు ఢిల్లీ కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# ఐపీఎల్ 2027 షెడ్యూల్ లో మార్పు!



తీవ్రమైన ఎండలు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో కీలక మార్పులు చేయాలని బీసీసీఐ భావిస్తోంది. టోర్నీని రెండు వారాలు ముందే, అంటే మార్చి 10 నుంచి మే 15 మధ్య నిర్వహించేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అయితే ఐపీఎల్ మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదని, అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్‌ల వల్ల రెండు నెలల విండోను విస్తరించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) షెడ్యూల్‌లో కీలక మార్పు చేయాలని భావిస్తోంది. 2027 సీజన్ నుంచి టోర్నమెంట్‌ను కాస్త ముందుగానే ప్రారంభించాలని యోచిస్తోంది. ఎండలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల ఆటగాళ్లు, అభిమానులు ఇబ్బంది పడటంతో పాటు.. మ్యాచ్ నిర్వహణ కూడా కష్టంగా మారుతోందని బీసీసీఐ భావిస్తోందట. అందుకే కాస్త ముందుగానే సీజన్ ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా అయితే మార్చి చివరి నుంచి మే చివరి వరకు ఉండే ఐపీఎల్ షెడ్యూల్ ఉంటుంది. ఐపీఎల్ 2026 షెడ్యూల్ సైతం.. మార్చి 28న మొదలై, మే 31 వరకు కొనసాగింది. దానిని ఇకపై మార్చి 10 నుంచి మే 15 మధ్యకు మార్చేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు సాగితే 2027 ఐపీఎల్ సీజన్.. మార్చి రెండో వారంలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది.దేశంలోని అనేక ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రుతుపవనాల రాకకు ముందు కురిసే వర్షాల కారణంగా ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌లు ప్రభావితం అవుతున్నాయని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. "ఈ సంవత్సరం ఐపీఎల్ మార్చి 28న మొదలై మే 31 నాటికి ముగిసింది. అయితే, మే 15 తర్వాత టోర్నమెంట్ చివరి దశలో వర్షాలు పడే లేదా రుతుపవనాల సీజన్ మొదలయ్యే అవకాశం ఉందనే ఆందోళన ఉంది. మరోవైపు, తీవ్రమైన వేడి వాతావరణం ఆటగాళ్లకు గానీ, ప్రేక్షకులకు గానీ అనుకూలంగా ఉండదు. అందుకే టోర్నీని 2 వారాలు ముందే ప్రారంభించాలని బోర్డు భావిస్తోంది. దీనిపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో చర్చ జరుగుతోంది" అని బీసీసీఐ కార్యదర్శి తెలిపారు."ప్రస్తుతానికైతే ఐపీఎల్‌లో మ్యాచ్‌ల సంఖ్య పెంచడం అనేది సాధ్యం కాదు. 74 మ్యాచ్‌ల ఫార్మాట్‌ను విస్తరించే ప్రణాళికలు ఇప్పుడు లేదు. ఎందుకంటే వివిధ దేశాల నుంచి వచ్చే ఆటగాళ్లకు సంబంధించిన అనేక అంశాలను మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఎంతో కష్టపడితేనే ఐపీఎల్ కోసం రెండు నెలల విండో దొరుకుతోంది. అంతకుమించి ఎక్కువ సమయం కేటాయించడం అనేది చాలా కష్టం. ఎందుకంటే ఇతర దేశాలు కూడా ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. బట్టి, మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే విషయంపై ప్రస్తుతం ఎలాంటి చర్చా జరగట్లేదు" అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.

# బాలయ్య సినిమాలో కాజల్.. ఫస్ట్ లుక్ విడుదల




నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'చబీదీఖ111' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోందని టీమ్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. అంతేకాదు, ఈరోజు కాజల్ బర్త్‌డే సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఎప్పుడూ అల్ట్రా గ్లామరస్‌గా కనిపించే కాజల్.. ఈ పోస్టర్‌లో పక్కా డీసెంట్ అండ్ ఇంటెన్సివ్ లుక్‌లోకి మారిపోయింది. నీలిరంగు గళ్ళ చీర, కళ్లద్దాలు పెట్టుకుని, జుట్టు ముడివేసి ఒక పవర్‌ఫుల్ ప్రభుత్వ అధికారిణిలాగా లేదా ఒక సీరియస్ లాయర్ లాగా కనిపిస్తోంది. ఆమె వెనుక ఉన్న పాత రోజుల నాటి ఆఫీస్ సెటప్, టేబుల్‌పై ఉన్న ఫైళ్లు చూస్తుంటే.. బాలయ్య సినిమాలో కాజల్ క్యారెక్టర్‌కు చాలా వెయిట్ ఉందని అర్థమవుతోంది.

గతంలో బాలయ్య–గోపీచంద్ మలినేని కాంబోలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో మనకు తెలిసిందే. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ భారీ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.



# లవ్ గురూగా మారిన రాజమాత..

## రమ్యకృష్ణ హోస్ట్‌గా డేటింగ్ రియాలిటీ షో!


రాజమాత శివగామిగా పాన్ ఇండియా స్థాయిలో మెప్పించిన సీనియర్ నటి రమ్యకృష్ణ సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. లవ్ ఫెయిల్ అయిన వారి కోసం ఆమె 'లవ్ గురూ'గా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ 'బానిజే ఏషియా' సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న తమిళ డేటింగ్ రియాలిటీ షో 'సెకండ్ లవ్'కు రమ్యకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈ షో త్వరలోనే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమ్ కానుంది. జీవితంలో ప్రేమ విఫలమై, బ్రేకప్ లేదా విడాకులతో బాధపడుతూ ఒంటరిగా ఉన్న 12 మంది సింగిల్స్ (యువతీ యువకులు) ఈ షోలో కంటెస్టెంట్లుగా పాల్గొంటారు. గత చేదు జ్ఞాపకాలను మర్చిపోయి, తమ జీవితంలో రెండోసారి ప్రేమను వెతుక్కునేందుకు ఈ షో వారికి ఒక వేదిక కానుంది. ఒకే విల్లాలో ఉండే ఈ కంటెస్టెంట్లు రకరకాల టాస్కులు, భావోద్వేగపూరితమైన చర్చల ద్వారా ఒకరినొకరు అర్థం చేసుకుంటారు.

హోస్ట్‌గా రమ్యకృష్ణ ఈ 12 మంది కంటెస్టెంట్ల భావోద్వేగాలను పంచుకుంటూ వారు మళ్లీ మనసు విప్పి ప్రేమించడానికి ఒక మార్గదర్శిగా తోడుంటారు. షో ముగిసే సమయానికి వారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకుని సరికొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు.

ఈ షోకు సంబంధించిన అఫీషియల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో గాయపడిన గుండెకు రమ్యకృష్ణ ప్యాచ్–అప్ చేస్తూ కనిపిస్తున్న లుక్ ప్రేక్షకులు, ముఖ్యంగా నేటి జెన్–జీ యూత్‌ను బాగా ఆకట్టుకుంటోంది. 'మరో అవకాశం.. మరో ప్రేమకథ' అనే క్యాప్షన్‌తో ఈ షోపై ఆసక్తిని పెంచేశారు. ఓ ఓటీటీలోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇస్తూనే మరోవైపు సినిమాల్లోనూ రమ్యకృష్ణ బిజీగా ఉన్నారు. సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన ఆమె నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'జైలర్' సీక్వెల్ 'జైలర్ 2'లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రాబోతున్న ఈ క్రేజీ సీక్వెల్‌లో ఆమె తన పాపులర్ 'విజయ ముత్తువేల్ పాండియన్' పాత్రను మరోసారి పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఎస్.జె. సూర్య కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు.

# నార్నే నితిన్ 5.. క్రేజీ పోస్టర్ లో ఎన్టీఆర్ కూడా




వరుస విజయాలతో టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు యంగ్ హీరో నార్నే నితిన్. ప్రతి సినిమాలోనూ తనదైన నటనతో యూత్ కు బాగా కనెక్ట్ అవుతున్నాడు. లేటెస్ట్ గా తన కెరీర్ లో 5వ ప్రాజెక్ట్ కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన కొత్త పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత వెంకట్ కే నారాయణ ఎంతో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. యశ్, మెగాస్టార్ లాంటి హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలను నిర్మిస్తున్న ఈ నిర్మాణ సంస్థ ఇప్పుడు నార్నే నితిన్ తో చేతులు కలపడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో జూనియర్ లాంటి సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.:ర్శకుడు రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాను పూర్తి స్థాయి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించబోతున్నాడు. సినిమా అనౌన్స్మెంట్ కోసం డిజైన్ చేసిన పోస్టర్ ఐడియా నిజంగా నెక్స్ట్ లెవెల్ లో ఉందని చెప్పాలి. రెగ్యులర్ గా వచ్చే ఫస్ట్ లుక్ ఫార్మాట్ కు పూర్తి భిన్నంగా ఒక ఇన్స్టాగ్రామ్ పోస్ట్ లాగా దీన్ని క్రియేట్ చేశారు. నీలిరంగు ఆకాశం బ్యాక్ డ్రాప్ లో కనిపిస్తున్న ఈ పోస్టర్ చూడగానే మంచి ఫ్రెష్ ఫీల్ ఇస్తుంది. ఆ పోస్టర్ లో హీరో నితిన్ క్యాజువల్ డ్రెస్ లో ఒక గోడ మీద కూర్చుని చాలా రిలాక్స్ గా కిందకు చూస్తున్నాడు. అతనికి ఎదురుగా ఎర్రటి డ్రెస్ లో ఉన్న ఒక అందమైన అమ్మాయి నిలబడి ఉంది. ఆమె కేవలం వెనక వైపు నుంచి మాత్రమే కనిపిస్తోంది. ఆమె తన చేత్తో ఇన్స్టాగ్రామ్ లోని హార్ట్ సింబల్ ను టచ్ చేస్తున్నట్లుగా పోస్టర్ ను డిజైన్ చేసిన తీరు భలేగా సెట్ అయింది.ఈ క్యూట్ పోస్టర్ చూస్తేనే ఇది పక్కా రొమాంటిక్ లవ్ స్టోరీ అని మనకు ఇట్టే అర్థమైపోతుంది. ఇక ఇందులో రాసిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా అట్రాక్ట్ చేస్తోంది. ఆకాశంలో ఉంటది మూను.. నువ్వే నా లైఫ్ కి క్వీను అంటూ రాసిన ఆ కొటేషన్ ఫన్నీగా ఉంది. దానికి తోడు వాడిన క్రేజీ హ్యాష్ ట్యాగ్స్ యూత్ కు కనెక్ట్ అవుతున్నాయి. ఇందులో కామెడీ, ఎమోషన్స్ గట్టిగానే ఉండబోతున్నాయని క్లారిటీ వచ్చేసింది. ఈ పోస్టర్ లో మేకర్స్ వాడిన మరో మాస్టర్ స్ట్రోక్ ఏంటంటే.. గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ఈ పోస్ట్ ను లైక్ చేసినట్లుగా అందులో చూపించారు. లైక్డ్ బై జూనియర్ ఎన్టీఆర్ అని అక్కడ ప్రింట్ చేయడం ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇస్తోంది. నార్నే నితిన్ కు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన ఈ ప్రాజెక్ట్ లో నటించే మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# వెంకటేష్ డబుల్ ధమాకా..

## 100 రోజుల్లో 2 సినిమాలు!



విక్టరీ వెంకటేష్ రూటే సపరేట్ ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా బాక్సాఫీస్ హిట్లు కొట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్న వెంకీ.. ఇప్పుడు తన అభిమానులకు సరికొత్త డబుల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. కేవలం 100 రోజుల గ్యాప్‌లోనే రెండు భారీ సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తూ బాక్సాఫీస్ వద్ద డబుల్ ధమాకా సృష్టించబోతున్నారు. ఆ వివరాలు చూద్దాం.

దసరా బరిలో ఆదర్శ కుటుంబం: వెంకటేష్ సోలో హీరోగా నటిస్తున్న మోస్ట్ అవెటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. భారీ తారాగణం, ప్యూర్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న దసరా మరియు గాంధీ జయంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ డైలాగులు, వెంకీ టైమింగ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి. సంక్రాంతి విందుగా 'వెంకీ – అనిల్' 5వ చిత్రం: 'ఆదర్శ కుటుంబం' విడుదలైన సరిగ్గా 100 రోజుల గ్యాప్‌తో వెంకటేష్ మరో భారీ సినిమాతో జనం ముందుకు రానున్నారు. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో గురువారమే ఘనంగా ప్రారంభమైన ఈ చిత్రం 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఎఫ్2, ఎఫ్3 లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో థియేటర్లలో నవ్వుల పండగ గ్యారెంటీ అనిపిస్తోంది.



# మోనాల్! స్టైలిష్ కమ్‌బ్యాక్

గుజరాతీ భామ మోనాల్ గజ్జర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అల్లరి నరేష్ 'సుడిగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4'తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ భామ సాంప్రదాయ చీరకట్టులో దేవలోక రంభలా కనిపించే మోనాల్, అటు మోడరన్ డ్రెస్సుల్లోనూ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఆల్–బ్లాక్ మోడరన్ అవుట్‌ఫిట్ పిక్స్, దానికి పెట్టిన ఒక పవర్‌ఫుల్ క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..ఆల్–బ్లాక్ డ్రెస్‌లో మోనాల్ మెరుపులు: తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ స్టైలిష్ అండ్ మోడరన్ ఆల్–బ్లాక్ కో–ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంగింగ్ వీ–నెక్లైన్, నడుము భాగంలో కటౌట్ డిజైన్, కింద ఫ్లేర్డ్ రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో ఉన్న స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా హై–వైస్టెడ్, ఫ్లోవీ వైడ్–లెగ్ బ్లాక్ ట్రౌజర్స్ ధరించి తన టాప్ స్టైలింగ్‌ను మరింత బ్యాలెన్స్ చేసింది. ఈ మోడరన్ దుస్తుల్లో మోనాల్ గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటున్నారు ఫ్యాన్స్.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్'



ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను ఆగస్టు 28న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'భోగి' షూటింగ్ పూర్తి కాగానే, శర్వానంద్... డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వంలో ఒక అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను పట్టాలెక్కించనున్నాడు. ఇక ఈ నూతన చిత్రానికి సంబంధించిన ఆఫీస్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం బుధవారం జూబ్లీ హిల్స్‌లో ఘనంగా జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ–ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోగా, ఈ ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో శర్వానంద్ సరసన యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మించనుండగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు నెలలో ప్రారంభం కానుంది. శర్వానంద్, –శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌ను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.